క్లుప్తంగా

అన్నదానం



ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఆంజనేయస్వామి మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అంజయ్యనగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో 200మంది స్వాములకు అన్నం వడ్డించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు.

అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్‌ను కలిసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



స్వాగతం పలుకుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు

కూకట్‌పల్లి: మూసాపేట సర్కిల్‌కు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ సోలమన్‌ను తెలంగాణ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జవాన్ యాదగిరి, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చిరు నీలం, ప్రధాన కార్యదర్శి షేక్ అష్రఫ్, సహ అధ్యక్షుడు సాయికుమార్, మూసాపేట అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుభాష్ గౌడ్, కార్యనిర్వాహణ అధ్యక్షుడు లక్ష్మీ పవన్, యూనియన్‌నాయకులు కుమార్, నరసింహా, ఆంజనేయులు, దేవరాజ్, దుర్గయ్య, రాములు, వీరస్వామి, మహేష్, మల్లేష్, శివరాత్రి రవికుమార్, దాయల్ సింగ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

యూజీడీ పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి



అడ్డగుట్టలో యూజీడీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో చేపడుతున్న యూజీడీ పైపులైన్ నిర్మాణ పనులను మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కోరారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర, కాలనీవాసులు మూర్తి, మాధవ్, నిరంజన్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్తంభాలను తొలగించి రోడ్డు పనులు చేపట్టాలి



సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రైల్వేస్టేషన్ వద్ద సీసీరోడ్డు పనులు చేపట్టేందుకు స్థలాన్ని మంగళవారం కార్పొరేటర్ సబీహా బేగం పరిశీలించారు. మొదటి డ్రైనేజీ లైన్, తాగునీటి పైపులైన్ వేయాలన్నారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపించిన తర్వాతనే రోడ్డు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గౌసుద్దీన్, వినాయకరావు, మూర్తి, కాంట్రాక్టర్ యాదగిరి, నజీర్, సంపత్‌రెడ్డి, రఫియా పాల్గొన్నారు.

14 నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్సీఎల్ నార్త్ ఎవెన్యూ సాయిబాబా ఆలయం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 16 వరకు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. 14న కాగడ హారతి, గణపతి పూజ, గణపతి హోమం, సుబ్రహ్మణ్య హోమం, 15వ తేదీన చండీహోమం, దత్త హోమం, అన్నసంతర్పణ, 16వ తేదీన రుద్రహోమం కలశాభిషేకం, పుష్పాభిషేకం, అన్నసంతర్పణ సాయంత్రం పల్లకి సేవ ఉంటుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

శభాష్..

ఇంటర్‌లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



అను 981 | అయేషా 981 | బిందుదేవి 468
ప్రియాంక 969 | మీనాజ్‌బేగం 469 | జాకేయాబేగం 442

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పేద విద్యార్థులు అయినా ప్రభుత్వ కళాశాలలో చదివి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించారు. 577 మంది విద్యార్థులు విద్యార్థులు హాజరు కాగా 292 మంది పాస్ అయితే 285 మంది ఫెయిల్ అయ్యారు. వొకేషనల్ సీజీఏ కోర్సులో ఓంకార్ 490 మార్కులు, సీజీఏ కోర్సులో కామ్ని కుమారి 479, జాకేయ బేగం ఎంపీసీ 442 మార్కులు, మీనాజ్ బేగం 469 మార్కులు సీఈసీలో, బిందు దేవి సీఈసీలో 468 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సీజీఏ కోర్సులో అయేషా 981 మార్కులు, అను పీఎస్‌టీటీ కోర్సులో 981 మార్కులు, ఏఅండ్‌టీ కోర్సులో రుబీనా బేగం 979, బైపీసీ గ్రూపులో గాయత్రి 983 మార్కులు, మహేశ్వరి ఎంపీసీ గ్రూపులో 978 మార్కులు, ప్రియాంక బైపీసీ కోర్సులో 969మార్కులు సాధించారు. ఇంటర్ (జనరల్) మొదటి సంవత్సరంలో 42.67, రెండో సంవత్సరంలో 46.48 శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరలో 80.83, రెండో సంవత్సరంలో 68.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. – మూసాపేట

కార్టున్స్ అంటే చాలా ఇష్టం..



మా అక్క చెప్పడంతో ఈ కాలేజీలో జాయిన్ అయ్యాను. అమ్మ ఇంట్లోనే ఉంటుంది. నాన్న ఫ్యాన్ కంపెనీలో పనిచేస్తాడు. మంచి కార్టున్స్ వేయాలనేది నా లక్ష్యం. అమ్మ, నాన్నను మంచిగా చూసుకుంటాను.

– కామ్ని కుమారి సీజీఏ (479)

ఇంజినీర్ అవ్వాలని కోరిక..



ప్రశాంత్ నగర్‌లో ఉంటాం. మా డాడీ కష్టపడి చదివిస్తున్నారు. నేను కూడా కష్టపడి చదివి ఇంజినీర్ అవ్వాలని కోరిక. వారిని మంచిగా చూసుకుంటాను.

– మహేశ్వరి, ఎంపీసీ(972)

అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నాం

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా మంగళవారం ఆయన జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శ్రీరాఘవేంద్రకాలనీ, వెంకటేశ్వరకాలనీ వెస్ట్, ఈస్టులలో పర్యటించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. శ్రీరాఘవేంద్రనగర్ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఉమాపతి, వెంకటేశ్వర కాలనీ వెస్ట్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ చెక్రీ, వెంకటేశ్వర ఈస్ట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జనరల్ సెక్రెటరీ మహేష్, బీఆర్‌ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న శ్రీరాఘవేంద్ర కాలనీవాసులు

◆ గోదావరి హోమ్స్‌లో రూ.69 కోట్లతో చేపడుతున్న ఎస్‌ఎన్‌డీపీ నాలా నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం

కుత్బుల్లాపూర్: సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు వేగవంతం చేశారు. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ – అయోధ్యనగర్ మీదుగా సుమారు రెండున్నర కిలోమీటర్లు సీఆర్‌ఎంపీ నిధులతో చేపట్టిన డివైడర్ల మధ్య సెంట్రల్ లైటింగ్ కోసం ఇటీవల దిమ్మెలు కట్టారు. దీంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి సుమారు రూ.25లక్షలతో 80 పోల్స్ లైట్లు అమర్చే పనులను పూర్తి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత ఆదేశాలతో జోనల్ విద్యుత్ డీజీ రఘుపతిరెడ్డి దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే జీన్స్ ఫ్యాక్టరీ వద్దకు పోల్స్ బిగించే పనులు పూర్తి చేశారు. మరో రెండు మూడు రోజుల్లో అయోధ్యనగర్ వరకు పోల్స్ బిగించి అనంతరం లైట్లు ఏర్పాటు చేసేందుకు వైర్లను గుంజుతున్నారు.. సుమారు 25 మీటర్లకు ఒక పోల్స్ చొప్పున ఏర్పాటు చేస్తూ మొత్తం రెండు కిలోమీటర్ల మేర ఈ విద్యుత్ అనుసంధానం చేశారు.



అయోధ్యనగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ

బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు

బీజేపీ నాయకుడు రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: గడప గడపకు బీజేపీ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ మంగళవారం కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్‌కాలనీలో అయ్యప్పస్వామి దేవాలయం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధులను ఇంటికి పంపాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు రేషన్ కార్డులు, పెన్షన్లు ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని అన్నారు. స్వార్థపూరిత రాజకీయాలకు ప్రజలు గుడ్‌బై చెప్పాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, శ్రీహరి యాదవ్, సీనియర్ నాయకులు వెంకటేష్, నరేష్, రఘునాథ్, శ్రీనివాసరెడి శ్రీధర్ పటేల్, బాలు యాదవ్, విజయ్‌కుమార్, శ్రీనివాస్ పటేల్ సిద్ధయ్య తదితరుల పాల్గొన్నారు.

రేపు బీజేపీ ఆత్మగౌరవ దీక్ష

కూకట్‌పల్లి: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో తొమ్మిది ఏళ్లుగా పేదలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ 'మన ఇళ్లు మనకు ఇవ్వాలి'అనే డిమాండ్‌తో బీజేపీ ఆత్మగౌరవ దీక్ష చేపట్టనుందని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ జి. శ్రీకర్‌రావు పేర్కొన్నారు. మూసాపేట జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద కూకట్‌పల్లి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ గురువారం ఉదయం 10గంటల నుంచి 12వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల వరకు ఈ దీక్ష కొనసాగనుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

దుండిగల్: మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది. దుండిగల్ మున్సిపల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆక్రమణలపై మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇటీవల తరుచూ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మల్లంపేట సాయిబాలాజీలో హెచ్‌ఎండీఏ అనుమతికి మించి అదనపు అంతస్తు నిర్మిస్తున్నారన్న ఫిర్యాదు అందింది. వెంటనే సిబ్బందిని పంపించి నిర్మాణాన్ని కూల్చి వేయించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తా

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ మూడో ఫేజ్‌లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులతో కలిసి మంగళవారం పాదయాత్ర చేశారు. కాలనీలో డ్రైనేజీ, తక్కువ ప్రెషర్‌తో మంచినీరు సరఫరా, అంతర్గత రోడ్ల మరమ్మతులు, రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈ ఆనంద్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కట్టా నర్సింగరావు, జీఎల్ రెడ్డి, పిడికిటి గోపాల్, శ్రీనాథ్, ఏసుబాబు, రాము, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ 3వ ఫేజ్‌లోని సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌మందడి శ్రీనివాసరావు

కూతురిపై సవతి తండ్రి లైంగికదాడికి యత్నం

- ఆత్మరక్షణ కోసం కర్రతో తలపై మోదిన బాలిక
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

కుత్బుల్లాపూర్: లైంగికదాడికి యత్నించిన సవతి తండ్రిపై కుమార్తె తనను రక్షించుకునే క్రమంలో కర్రతో దాడి చేయగా తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన జయశ్రీనాయక్ అనే మహిళకు 30 ఏళ్ల క్రితం వివాహం కాగా నలుగురు సంతానం ఉన్నారు. అయితే ఎనిమిదేళ్ల క్రితం కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యాభర్తలు విడిపోయారు. అప్పటి నుండి నలుగురు పిల్లలు తండ్రి వద్దనే ఉంటూ వస్తుండగా, జయశ్రీనాయక్ మాత్రం పద్మనాభనాయక్ అనే వ్యక్తితో సహజీవనం కొనసాగిస్తోంది. వీరిద్దరు గత ఏడాది కిందట నగరానికి వలస వచ్చి కండ్లకోయ జీవికె ఈఎంఆర్‌ఐలో పని చేసుకుంటూ అక్కడే ఓ రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నారు.



మృతుడు పద్మనాభనాయక్

గత మూడు నెలల క్రితం జయశ్రీనాయక్ కూతురు(17) తల్లి వద్దకు వచ్చింది. ఈ క్రమంలో సవతి తండ్రి చేష్టలు నచ్చేవి కావు, దీంతో పలుమార్లు అతన్ని హెచ్చరించినా తీరు మార్చుకోలేదు. ఈ నెల 8న మధ్యాహ్నం సమయంలో జయశ్రీనాయక్ డ్యూటీకి వెళ్లగా ఇంట్లో కుమార్తె ఒంటరిగా ఉంది. దీంతో మద్యం సేవించి వచ్చిన పద్మనాభనాయక్ ఆమెపై లైంగికదాడికి యత్నించాడు. ఈ క్రమంలో తనుకు తాను రక్షించికునే క్రమంలో కడి (కర్ర)తో అతని తలపై దాడి చేసింది. దీంతో అతను అపస్మారక స్థితికి చేరుకోవడంతో మధ్యాహ్నం భోజనం చేసేందుకు ఇంటికి వచ్చిన జయశ్రీనాయక్‌కు జరిగిన విషయం చెప్పింది. దీంతో పద్మనాభనాయక్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 7.30 గంటలకు మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ యూనిట్ యూపీహెచ్‌సీ అధ్యక్షురాలిగా నజీమా



కుత్బుల్లాపూర్ యూనిట్ టీఎన్జీవో సభ్యులతో జిల్లా చైర్మన్ రవిప్రకాష్

కుత్బుల్లాపూర్: టీఎన్జీవో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ యూనిట్ యూపీహెచ్‌సీ ఎన్నికలు మంగళవారం ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ రవిప్రకాష్ అధ్యక్షతన జరిగాయి. అధ్యక్షురాలిగా నజీమా (ఆరోగ్యశాఖ), ప్రధాన కార్యదర్శిగా జ్యోతి (ఐసీడీఎస్), కోశాధికారిగా సత్యజ్యోతి (ఆరోగ్యశాఖ), కార్యవర్గ సభ్యులుగా రఘు (బీసీ వెల్ఫేర్), కిషన్ (పశుపోషణ), నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ.. ఇటీవల రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలన్నారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఈశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు జేమ్స్ దాస్, మల్కాజ్‌గిరి యూనిట్ ప్రధానకార్యదర్శి రామచంద్రం, కోశాధికారి అరుణ, సత్యం తదితరులు పాల్గున్నారు.

ఘనంగా మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలు



రాణా ప్రతాప్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని రాణా ప్రతాప్ నగర్‌లో మహారాణా ప్రతాప్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరాక్రమానికి మారుపేరుగా నిలిచిన రాణా ప్రతాప్ పోరాట స్ఫూర్తితో నేటి యువతరం కూడా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్ పెయింటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల 'మోదీ సర్కార్.. ఈసారి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం'అని గోడలపై రాయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్, పులిగొళ్ల శ్రీలక్ష్మి, వెంకట్‌రెడ్డి, కృష్ణంరాజు, మోహన్, కృష్ణశర్మ, వెంకట రమణా రెడ్డి, శ్రవణ్, సాయి చంద్, జలేందర్, రేఖ, అభిషేక్, అంకిత్, వేణు, సాయి, ప్రవీణ్, సునీల్, స్వాతి, పద్మ పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం

ఆల్విన్‌కాలనీ: ఉన్నత విద్యలో రాణించేందుకు పేద విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నామని ఆల్విన్‌కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటపాపయ్యనగర్ కాలనీలోని కార్యాలయంలో మంగళవారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రెడ్డి సంక్షేమ సంఘం తరపున ఆర్థిక స్థోమత లేక ఉన్నత విద్యకు దూరమవుతున్న రెడ్డి కులంలోని పేద విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. అనంతరం అధ్యక్షుడు రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులు తమను సంప్రదిస్తే సంఘం తరపున అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అనిరుద్రారెడ్డి, జీవన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రాజారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ఎస్సార్సీ గాయత్రి



ప్రతిభ కనబర్చిన ఎస్సార్సీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులతో కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు

కూకట్‌పల్లి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్సార్సీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. పటిష్టమైన అకాడమీ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ ఫలితాలు సాధించామని విద్యాసంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రీకర్ 467, డి లావణ్య 467, డి. నిహారిక 467, ఏ. శ్రీవిద్య 467 మార్కులు సాధించారు. బైపీసీలో ఏ. శృతి 436, ఎం. దీక్షిత్ 436, ఎంఈసీలో జీ. రాగిణి 492, సైదాముస్ర 489 మార్కులు సాధించారు.

◆ అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం. మహితాదేవి 992, కే. దీపిక 992, బైపీసీలో విజ్రయాయ్ 992, ఎంఈసీలో వై. ప్రేరణ 986 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, డీజీఎం బి. భగవాన్‌రెడ్డి, అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్, జోనల్ ఇన్‌చార్జి సీహెచ్ నరేష్, సీహెచ్ వాసు, బావాజీ, ప్రిన్సిపాల్ బి. సురేష్‌లు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

మిస్టరీగానే వెంకటేశ్‌గౌడ్ హత్య

దుండిగల్: ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితులను గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. దుండిగల్ గ్రామానికి చెందిన ఈదుల కంటి వెంకటేశ్‌గౌడ్(46) ఫైనాన్స్ వ్యాపారంతో పాటు సెంట్రింగ్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. కాగా ఈనెల 7వ తేదీన డి.పోచంపల్లి కుడికుంట చెరువు సమీపంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే అదే రోజు అతనికి ఫోన్ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అతని పాత్ర లేదని తెలిసింది. వెంకటేశ్‌గౌడ్‌ను కలిసిన వ్యక్తి అదే రోజు తిరిగి తన ఇంటికి వెళ్లిపోయినట్లు పోలీసులు సాంకేతికంగా గుర్తించారు. సమీప ప్రాంతానికి చెందిన దాదాపు 20 మందిని సైతం విచారించినట్లు సమాచారం. అందరితో కలివిడిగా, సౌమ్యంగా ఉండే వెంకటేశ్‌ను ఎవరు హత్య చేశారన్నది మిస్టరీగా మారింది. కుటుంబ సభ్యులు సైతం ఎవరిపై అనుమానాలు వ్యక్తం చేయలేదు. 7వ తేదీన ఆయన దుండిగల్ గ్రామంలోని ఇంటి నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వచ్చిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో దర్యాప్తు కష్టసాధ్యమవుతోంది. త్వరలోనే కేసును చేధిస్తామని పోలీసులు తెలిపారు.

పోలీసులు గుండె పరీక్షలు చేయించుకోవాలి



పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జీడిమెట్ల: పోలీసులు తప్పనిసరిగా గుండె పరీక్షలు చేయించుకోవాలని బాలానగర్ డీసీపీ టి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలోని ఏడు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అమీర్‌పేట్‌లోని వెల్‌నెస్ ఆస్పత్రి వైద్యులు పోలీసు సిబ్బందికి ఈసీజీ, టూడీకే పరీక్షలు నిర్వహించారు. ఎల్లప్పుడు డ్యూటీలో ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులు ఆరోగ్యంగా ఉండాలని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆస్పత్రి జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. వైద్య శిబిరంలో బాలానగర్ ఏసీపీ గంగారాం, ఏడు పోలీస్‌స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వెలిసిన డబ్బాలు.. జరిగిన గొడవలు

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వెలిసిన డబ్బాల విషయం ఆందోళనకు దారి తీసింది. తహసీల్దార్ కార్యాలయం ముందు కొంతమంది జిరాక్స్, టీకొట్టు, ఇతర షాపుల నిమిత్తం రాత్రికి రాత్రికి డబ్బాలు వేసుకున్నారు. మంగళవారం ఉదయం ఈ స్థలం నాదంటే నాదని కొంతమంది వాదించుకున్నారు. ఇంతలో మరో ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చి స్థానికంగా మమ్మల్ని కాదని వేరే వాళ్లు ఎలా డబ్బాలు ఏర్పాటు చేస్తారని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్‌రెడ్డితో వాగ్వాదానికి దిగారు. దీంతో గొడవ పెద్దది అవ్వడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KUKATPALLY COURT, AT KUKATPALLY
S.O.P. No. 03 of 2023

Between:
1. Dr.Malarkodi Gunabushanam, W/o. Late Gunabhushanam Nasi, Aged about 72 years, Occ: Retired Employee, Presently residing at 14 Beachside Common, Westport, CT 06880, USA.
2. Dr.Vikraman Gunabushanam, S/o. Late Gunabhushanam Nasi, Aged about 47 years, Occ: Doctor, Presently residing at 7067 Bennington Woods Drive, Pittsburgh, PA 15237, USA.
3. Dr.Gowthaman Gunabushanam, S/o. Late Gunabhushanam Nasi, Aged about 43 years, Occ: Doctor, Presently residing at 14 Beachside Common, Westport, CT 06880, USA, All the above petitioners are local residents of H.No.4-189, Ferozguda, Bowenpally Post, Hyderabad.

...Petitioners

AND

1. The Manager, Axis Bank, Balanagar, Hyderabad,
2. All Concerned

...Respondents

NOTICE

The above named petitioners herein have filed the above S.O.P. No.3 of 2023 for grand of Succession Certificate under section 372 of Indian Succession Act for an amount of Rs. 1,24,141,70.24 Paisa transfer standing in the name of the deceased Late No. Guna bushanam to be effected by the 1 to 3 petitioners, 1st respondent. The said S.O.P. No.3 of 2023 stands posted on 28-05-2023 at 10.30 AM. If anybody has got objection for grant of the above relief in favour of the above said petitioners, they may file their objections before the undersigned on the said date. Otherwise the matter will be heard and decided as per the rules.

By direction of the Hon'ble Principal Senior Civil Judge, Kukatpally Court, At Kukatpally.

Sd/- Smt. NASEEM ARA,
Advocate for Petitioners
Office at: Flat No.504, 5th Floor, Modern Residency Apartments, Besides Muslim Maternity Hospital, Hyderabad.